వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 31 ఆగస్టు, 2023

# వృద్ధుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వృద్ధుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు30 (వాయిస్ టుడే):** వృద్ధులకు ఉన్న సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం అమలుపై నిర్వహించిన సీనియర్ సిటిజన్ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృద్ధులు తమ సమస్యలను తెలియజేశారు. ఆర్టీసీ బస్సులలో వృద్ధులకు రాయితీ కల్పించాలని, వృద్ధులకు కొన్ని సీట్లు కేటాయించాలని, ఆస్పత్రిలో వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ప్రత్యేక డేకేర్ సెంటర్లు, వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వృద్ధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, నియమావళి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులను పిల్లలు సరిగ్గా చూసుకోని పక్షంలో రెవెన్యూ డివిజన్ అధికారికి దరఖాస్తు అందిస్తే నిర్దేశిత సమయంలో హియరింగ్ ఏర్పాటు చేసి ఆర్డర్ పాస్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశామని, పిల్లలకు ఇచ్చిన ఆస్తులను సైతం వెనక్కి తీసుకునే అవకాశాన్ని చట్టం కల్పించిందని కలెక్టర్ అన్నారు. తల్లిదండ్రుల, వయోవృద్ధుల సంక్షేమ పోషణ చట్టంపై విస్తృతంగా ప్రచారం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 186 మంది సీనియర్ సిటిజన్లకు గుర్తింపు కార్డులు ఇచ్చామని, వచ్చే సమావేశం నాటికి ప్రతి సీనియర్ సిటిజన్ కు గుర్తింపు కార్డు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వృద్ధుల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తామని, వృద్ధులకు అవసరమైన వైద్య సదుపాయాలు సకాలంలో అందించే దిశగా చర్యలు తీసుకుంటామని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వృద్ధులకు ఉండే వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో వృద్ధుల కోసం ఏర్పాటు చేసే హెల్ప్ డెస్క్ లో వృద్ధులు వారి దరఖాస్తులు అందిస్తే, వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ఆ దరఖాస్తు పరిష్కారం అయ్యే దిశగా హెల్ప్ డెస్క్ పనిచేస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లా పరిధిలోని ఆర్టీసీ బస్సులలో వృద్ధులకు సీట్లు కేటాయించే దిశగా డిపో మేనేజర్ల ద్వారా చర్యలు తీసుకుంటామని, వృద్ధులకు బస్సు, రైల్ ప్రయాణంలో రాయితీ కల్పన ప్రభుత్వ పాలసీ అంశమని దానిపై ప్రభుత్వానికి లేఖ పంపుతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వృద్ధుల కోసం రెండు ప్రత్యేక సెంటర్లలో ప్రత్యేక ట్రేట్నర్ల ద్వారా యోగ, లాఫింగ్ క్లాసెస్ శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే ఎన్నికలలో భాగస్వామి అయ్యేందుకు వృద్ధులంతా ఓటరు జాబితాలో తమ పేర్లను చెక్ చేసుకోవాల ని, తమ ఇంటితో పాటు, ఇంటి చుట్టుప్రక్కల వాళ్ళు, స్నేహితులు, బంధువులు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు అయ్యేలా చూడాలని, పోలింగ్ రోజున వృద్ధులంతా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకొని యువతకు మార్గదర్శకంగా నిలవాలని కలెక్టర్ కోరారు. వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం అమలుపై ప్రతినెల సమావేశం నిర్వహించుకొని పనుల పురోగతిపై చర్చించుకోవడం జరుగుతుంద ని, సమీకృత కలెక్టరేట్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్, ఆసుపత్రులలో ప్రత్యేక క్యూ లైన్, జిల్లాలో రెండు ప్రత్యేక కేంద్రాల ద్వారా యోగ లాఫింగ్ క్లాస్ శిక్షణ రెండు, మూడు రోజుల్లో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం ప్రకారం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులు ఓటరు జాబితాలో తమ పేర్లు సరి చూసుకోవాల ని, రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో, జిల్లా సంక్షేమ, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, గోదావరిఖని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.టీ.స్వామి, కల్వచెర్ల సమాజ అవగాహన సేవ నిర్వాహకులు నూనె రాజేశం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయ్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ జీవన్ రాజు, రిటైర్డ్ టీచర్ ఏ సుందరి, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ కావేరి రాజగోపాల్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




## నూతన స్నేహ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం

### కార్పొరేటర్ - సింగిరెడ్డి పద్మారెడ్డి

**బోడుప్పల్, ఆగస్ట్ 30 ( వాయిస్ టుడే):** ఈ రోజు మేడిపల్లి సాయి నగర్ కాలనీ వద్ద ఏర్పాటుచేసినటువంటి నూతన స్నేహ చికెన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి బోడుప్పల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్నేహ చికెన్ సెంటర్ యాజమాన్యం మహేష్, ఉపేందర్, శ్రవణ్ మరియు సాయి నగర్ కాలనీ యువత పాల్గొన్నారు.

## దుబ్బాకకు బస్సు డిపో తెచ్చింది స్వర్గీయ ముత్యంరెడ్డి



**దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట:** భూంపల్లి మండలం బేగంపేట్ గ్రామంలో 13వ రోజు ఆత్మగౌరవ పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కామెంట్స్ దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ ఆగస్టు 30, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిన ప్రభుత్వం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. బేగంపేట్ తోపాటు అనేక గ్రామాల్లో మంచినీళ్ల అనేక గ్రామాల్లో మంచినీళ్ల సమస్య ఉన్నప్పటికీ మంచినీటి పండగ జరుపుకోవాలని ప్రభుత్వం ఆదేశించడం బాధాకరం. గతంలో బస్సు సౌకర్యం రోడ్డు సౌకర్యం కల్పించింది ముత్యంరెడ్డిదే . ముఖ్యమంత్రితో కొట్లాడి దుబ్బాకకు బస్సు డిపో తెచ్చింది స్వర్గీయ ముత్యంరెడ్డి

## తీజ్ ముగింపు ఉత్సవల్లో పాల్గొన్న తోట కూర జంగయ్య యాదవ్



**మేడిపల్లి, ఆగస్ట్ 30 (వాయిస్ టుడే):** కాకతీయ కాలనీ లోని కాకతీయ నగర్ లో జరిగిన బంజారా తీజ్ ముగింపు ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు తోటకూర జంగయ్య యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, పి ఎం సి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, శ్రీలత బద్రు నాయక్, పిఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ వాసుదేవా కాలనీ రోడ్ నెంబర్6



**కరీంనగర్ ఆగష్టు 30(వాయిస్ టుడే):** నూతనంగా నిర్మించే ఎస్ డబ్ల్యూ జి డ్రైన్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీమతి శ్రీ ఆకుల నర్మద నరసన్న ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు కార్పొరేటర్ కు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి...

### -ప్రజామిత్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్ ఆగష్టు 30(వాయిస్ టుడే):** జర్నలిస్టులకు, న్యాయవాదులకు కరీంనగర్ లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..బొమ్మకల్ గ్రామంలో న్యాయవాదులకు సర్వే నెంబర్ 95,96లో 1981 సంవత్సరంలో పది ఎకరాల స్థలానికి ప్రభుత్వం చెప్పిన రేటు చెల్లించడం జరిగిందన్నారు. ఆది చెరువు శిఖమని చెప్పి అది అక్కడే ఆగిపోయింది అన్నారు. 2022 ఆగస్టులో కరీంనగర్ కలెక్టరేట్లో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ లు అప్పటి కలెక్టర్ కర్ణన్ ల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో న్యాయవాదులకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదని, వెంటనే కేటాయించాలన్నారు. 2005 సంవత్సరంలో 77 మంది జర్నలిస్టులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. అయితే ప్రస్తుతం 2023 జూన్ లో సీనియారిటీ ఆధారంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న మంత్రి ఎందుకివ్వలేదని? ఆయన ప్రశ్నించారు. వెంటనే న్యాయవాదులకు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రి గంగుల కమలాకర్ ను కోరారు. కరీంనగర్ లో వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పేరుతో దుబారా జరుగుతుందన్నారు. కరీంనగర్ లో ఐటీ టవర్ కట్టారు కానీ అందులో ఉద్యోగాలు లేవన్నారు. కరీంనగర్ లో అవినీతి, అక్రమాలు జరుగుతున్న ప్రతిపక్ష పార్టీలు ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో చంద్రయ్య, రామ్ రెడ్డి, రామ్మూర్తి, శేకిల్ తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ మెంబర్ రాజేశ్వరి గణేష్‌కి రాజీనామా



**దుబ్బాక (వాయిస్ టుడే)న్యూస్ ఆగస్టు 30:** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ రాజేశ్వరి గణేష్ గారు బిజెపిలోకి చేరిన ఘనత రఘునందన్ రావు చేతుల మీదగా వార్డ్ మెంబర్ బీజేపీలోకి కండువా కప్పుకొని రావడం జరిగింది కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు బిజెపిలోకి వలసలు కొనసాగుతున్నాయి ఈరోజు దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు గారి సమక్షంలో బిజెపిలో చేరిన దౌల్తాబాద్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ రాజేశ్వరి గణేష్ గారు దౌల్తాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు గణేష్ గారు మరియు గ్రామంలో యువతి యువకులు చాలా పెద్ద ఎత్తున బిజెపిలోకి చేరారు మాకు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నంతకాలం మా బ్రతుకులు ఇంతేనని చెప్పడం జరిగింది బిఆర్ఎస్ కార్యకర్తలకు మరియు వార్డ్ మెంబర్లకు ఏమాత్రం మా మీద ప్రేమ లేకుండా పోయింది అని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో చాలాసార్లు వాళ్ళ ఆవేదన వ్యక్తం చేశారు అయినా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వీరిని పట్టించుకోకుండా దౌల్తాబాద్ మండలం ని ఎలాంటి డెవలప్మెంట్ చేయకుండా ఆయన నచ్చిన లీడర్లకు కార్యకర్తలకు కాంట్రాక్టర్ ఇవ్వడం జరిగింది అందుకు మాకు బి.ఆర్.ఎస్ పార్టీ మీద విరక్తి చెంది బిజెపిలోకి మా టైగర్ దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి ఆధ్వర్యంలో బిజెపి కాంవాక్ అప్పుకొని పార్టీలోకి వాహనించాము మాకు ఎంతో ఆనందం కలిగింది మాకు అన్ని విధాలుగా మా ఎమ్మెల్యే రఘునందన్ రావు గారు ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## నగరాభివృద్ధికి పుష్కలంగా నిధులు

### -మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ఆగష్టు 30(వాయిస్ టుడే):** స్వరాష్ట్రంలో కరీంనగర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తుందని, నగరంలోని లింక్ రోడ్లన్ని పూర్తి చేసుకున్నామని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం నగరంలోని పాత బజార్ శివాలయం-కాపువాడ లింక్ రోడ్డు పనులను మేయర్ సునీల్ రావుతో కలసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..దశాబ్ద కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మళ్లీ గెలిచి అభివృద్ధిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.2,500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఏర్పాటు తర్వాతి నుంచి నియోజకవర్గంలో ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి రానున్న ఎన్నికల్లో కరీంనగర్ లో గులాబీ జెండా ఎగరాలని అన్నారు. దొంగ మాటలు చెప్పేవాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఓట్ల కోసం డ్రామాలడే వాళ్లకు అవకాశం ఇస్తే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నగరాన్ని రాష్ట్రంలోనే రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నేతికుంట యాదయ్య, కోలమాలతి సంపత్ రెడ్డి, మున్సిపల్ డీఈలు మసూద్, నాగమల్లేశ్వర రావు, ఏఈ వాణి తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

### మేతకు వెళ్లి మృత్యువాత.. లక్ష రూపాయల నష్టం

**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు30(వాయిస్ టుడే):** సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రెండు గేదెలు మృత్యువాత పడి దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగింది ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వార్తా కథనం ప్రకారం గట్టేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హమీద్ కు చెందిన రెండు గేదెలు ఈనెల ఇరవై ఐదు శుక్రవారం మేతకు వెళ్లిన గేదేలు మానేరు వాగు సమీపంలో ఉన్న భావి సమీపంలో విద్యుత్ వైర్లు తాకి కరెంట్ షాక్ తో అక్కడికక్కడే రెండు గేదెలు మృతి చెందాయి, గేదెల విలువ దాదాపు ఒక లక్ష రూపాయలకు పైగానే ఉంటుందని బాధితుడు మహమ్మద్ హమీద్ తెలిపారు ప్రభుత్వం తనను ఆదుకోవాలని మహమ్మద్ హమీద్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు కాగా మహమ్మద్ హమీద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తోనే రెండు గేదెలు మరణించాయని తెలిపారు.

## ఇండియన్ మిషనరీ సెకండరీ స్కూల్ (బసంత్ నగర్)లో రాఖీ పౌర్ణమి వేడుకలు




**కరీంనగర్ ఆగష్టు 30(వాయిస్ టుడే):**రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇండియన్ మిషనరీ సెకండరీ స్కూల్ నందు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ మహేంద్రన్ ఈ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ అన్నకు తమ్ముడికి ప్రేమ సూచకంగా సోదరి కట్టే ఈ రాఖీ సోదర ప్రేమకు ప్రతీక అని, తన సోదరుడు మహోన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ సోదరి రాఖీ కడితే, ప్రతి కష్టం నుండి నిన్ను కాపాడతానని సోదరుడు అభయమిస్తాడని , వయస్సుతో నిమితం లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకొనే ఈ పండుగ మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాల విశిష్టత ను తెలిపే పండుగలలో ముఖ్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రిని సందర్శించిన వైస్ ఛాన్సెలర్



**కరీంనగర్, ఆగష్టు 30 (వాయిస్ టుడే):** సంకసాల మల్లేష్ వైస్ ఛాన్సెలర్ శాతావాహన యూనివర్సిటీ సతీస మేతంగా లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ ఉదార నేత్ర వైద్యశాలను సందర్శించి మరియు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆ తరువాత ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి ఆసుపత్రి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆసుపత్రి లో ప్రారంభించిన నూతన విభాగలైన మెల్లకన్ను, రెటిన మరియు గ్లాకోమా గురించి ఆయా పరీక్ష పరికరాలను చూసి సంతోషపడ్డారు మరియు నేత్ర జ్యోతి పథకానికి ఆర్థిక సహాయం అందించారు. యూనివర్సిటీ లోని టీమ్ ద్వారాకాని మరివిధంగానైనా ట్రీ ప్లాంటేషన్ గురుంచి కృషి చేస్తామని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండ వేణు మూర్తి ఆసుపత్రి మొత్తం చూపించారు. ట్రస్ట్ సభ్యుడు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి మరియు యూనివర్సిటీ అధికారులు రిజిస్ట్రార్ ఎం.వరప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ రవీందర్, సూపరింటెండెంట్ సి.హెచ్ హరికిషన్ పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్ అందచేస్తున్న బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.. మంద సంజీవరెడ్డి



**బోడుప్పల్, ఆగస్ట్ 30 (వాయిస్ టుడే):** ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది పేద , మధ్యతరగతి వాళ్లకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి అన్నారు. బోడుప్పల్ డివిజన్ పరిధిలోని వీరారెడ్డి నగర్ కాలనీ చెందిన దత్తాత్రి అనారోగ్య కారణంగా శాస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగిందని శాస్త్ర చికిత్స వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు రావడంతో ముఖ్యమంత్రి సహాయ నిది దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ నుండి రు. 60000/ ఏడవ డివిజన్ ఆంజనేయ నగర్ కాలనీ వాసి ఎం శైలజకు 60 వేల60 వేల చెక్కును కుటుంబ సభ్యులకు మందసంజీవరెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ 26వ డివిజన్60 వేల చెక్కును కుటుంబ సభ్యులకు మందసంజీవరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, 26వ డివిజన్ ఇన్చార్జి రాసల మహేష్ యాదవ్, ఉప్పరి విజయ్ విరారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.